నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


### కంకణశిల

కొత్త రాతి యుగం నాటి కంకణశిల (రింగ్ స్టోన్)ను ములుగు జిల్లా కన్నయ్యగూడెం మండలం భూపతిపూర్ గ్రామంలో గుర్తించినట్లు కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఏప్రిల్ 29న వెల్లడించారు. ఇది 6 వేల ఏండ్ల నాటిదని అంచనా వేశారు. ఇనుమును కనుగొనని కాలంలోనే కఠినమైన డోలమైట్ రాయిని కంకణశిలగా మలచడం ఎలా సాధ్యమైందో తెలియడం లేదన్నారు. ఈ రాతి పరికరం తవ్వకోల మీద, వలలను ముంచే బరువుగా, పూసలకు మెరుగుపెట్టడానికి ఆధారంగా ఉపయోగపడేది. ఇలాంటి శిలను గతంలో కర్ణాటక రాష్ట్రం బళ్లారి సమీపంలోని సంగనకల్లులో చరిత్రకారుడు, ప్రొఫెసర్ రవి కొరిసెట్టర్ తవ్వకాల్లో సేకరించారు. అది బళ్లారి మ్యూజియంలో ఉంది.

# మేటి.. ఐఐటీ

## ఫస్ట్ జనరేషన్ ఐఐటీలు

**ఐఐటీలు... ఇంజినీరింగ్ విద్యకు దేశ, ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన సంస్థలు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి కావాల్సిన ప్రొఫెషనల్స్‌ను తయారుచేయడానికి ఏర్పాటు చేసిన ఈ సంస్థలు నేటికి దేశంలో దిగ్గజ సంస్థలుగా నిలవడమే కాకుండా వేలాది పేటెంట్లను, రీసెర్చ్ పేపర్స్‌ను, స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్స్‌ను ఏర్పాటు చేస్తూ దేశానికి వేలాదిమంది నిపుణులను అందిస్తున్న మేధో ఫ్యాకల్టీలుగా కీర్తి గడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 23 ఐఐటీలు ఉన్నాయి. వీటిని ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరిస్తారు. 1959-60లలో ప్రారంభించిన ఐఐటీలను మొదటి జనరేషన్‌గా, తర్వాత కాలంలో రెండో జనరేషన్‌గా, 2016లో ప్రారంభించినవి మూడో జనరేషన్‌గా పిలుస్తుంటారు. 23 ఐఐటీల గురించి సంక్షిప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కోసం....**

### ఐఐటీ ఖరగ్‌పూర్



- దేశంలో మొదటి ఐఐటీ ఇది. దీన్ని 1951లో ప్రారంభించారు. ఈ సంస్థ నినాదం 'Yogah Karmasu Kaushalam'. కోల్‌కతాకు 150 కి.మీ. దూరంలో దీన్ని నిర్మించారు. బ్రిటిష్‌వారు నిర్మించిన నిర్బంధ క్యాంపు (జైలు)లో ఈ కాలేజీని ప్రారంభించడం విశేషం. నాడు స్వాతంత్ర్య యోధులను నిర్బంధించిన ఈ ప్రాంతం నేడు ఒక మహావిద్యాలయంగా మారింది. మొదట 224 మంది విద్యార్థులు, 42 మంది అధ్యాపకులతో ఈ ఐఐటీని ప్రారంభించారు. స్విస్ ఆర్కిటెక్ట్ డా. వెర్నర్ ఎం. మోజర్ దీనికి రూపకల్పన చేశారు. సుమారు 2100 ఎకరాల సువిశాల ఆవరణలో విద్యాలయం, వసతి గృహాలతో మినీ టౌన్‌షిప్‌గా విస్తరించింది. ప్రస్తుతం 770కి పైగా ఫ్యాకల్టీలు, సుమారు 16,590 మంది విద్యార్థులు, 940 మంది ఇతర స్టాఫ్ సిబ్బంది ఉన్నారు.
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఈ సంస్థలో మెటలర్జికల్ ఇంజినీరింగ్ చదివారు.
- ప్రస్తుతం ఈ సంస్థ డైరెక్టర్‌గా ప్రొ. వీరేంద్రకుమార్ తివారీ వ్యవహరిస్తున్నారు.
- క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఇండియాలో 4వ స్థానం, ప్రపంచంలో 222వ ర్యాంక్‌లో ఈ సంస్థ నిలిచింది.

### ఐఐటీ కాన్పూర్



- 'తమసోమా జ్యోతిర్గమయ' అనే నినాదంతో ఈ సంస్థను 1959లో కేంద్రం ప్రారంభించింది. యునైటెడ్ స్టేట్స్‌లోని తొమ్మిది పరిశోధనా విశ్వవిద్యాలయాల కన్సార్టియం సహాయంతో ఐఐటీ కాన్పూర్ ఇండో-అమెరికన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ప్రముఖ ఆర్థికవేత్త జాన్ కెన్నత్ గాల్‌బ్రీత్ మార్గదర్శకత్వంలో దేశంలో మొదటిసారి కంప్యూటర్ సైన్స్‌ను (1963లో) ప్రారంభించిన సంస్థ ఐఐటీ కాన్పూర్. 1055 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఐఐటీ కాన్పూర్‌ను నిర్మించారు. నోయిడాలో ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను 2012లో ఈ సంస్థ ప్రారంభించింది. ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, అంతర్జాతీయ సంబంధాల కోసం కార్యాలయాన్ని నిర్మించింది. అంతేకాకుండా న్యూయార్క్‌లో అలుమినస్‌తో కార్యాలయాన్ని ప్రారంభించింది. ఐఐటీ కాన్పూర్ ఇంజినీరింగ్, సైన్స్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, ఇంటర్‌డిసిప్లినరీ, డిజైన్ కోర్సులను అందిస్తున్నది.
- 2022-23 అకడమిక్ ఇయర్‌లో సుమారు 4500+ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 2000 మంది పీజీ, 2100 పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు.
- 555 మంది ఫ్యాకల్టీలు. 47 మంది విజిటింగ్ ఫ్యాకల్టీలు ఉన్నారు.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. మనీంద్ర అగర్వాల్ వ్యవహరిస్తున్నారు.

### ఐఐటీ బాంబే

- ఐఐటీలో బాగా క్రేజీ కలిగిన ఐఐటీగా ఇది పేరుగాంచింది. ఈ సంస్థను 1958లో ప్రారంభించారు. విదేశాల సహకారంతో ప్రారంభించిన మొట్టమొదటి ఐఐటీ. యునెస్కో, సోవియట్ యూనియన్ ఈ సంస్థకు నిధులను అందించాయి. ఈ సంస్థ నినాదం 'జ్ఞానం, పరమం, ధ్యేయం' (Knowledge is the supreme goal).
- ఇంజినీరింగ్, పరిశోధనల్లో దీనికి ప్రపంచ స్థాయి గుర్తింపు ఉంది. భారత ప్రభుత్వం ద్వారా 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినియన్సీ' గుర్తింపు పొందిన సంస్థ. ఇక్కడ ఇంజినీరింగ్‌తో పాటు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాలు కూడా ఉన్నాయి. ముంబైలోని పొవాయి ప్రాంతంలో సుమారు 495 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది.
- మొత్తం 15 అకడమిక్ డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ప్రస్తుతం 680 మంది ఫ్యాకల్టీలు పని చేస్తున్నారు. అత్యున్నత ప్రమాణాలతో దిగ్గజ ఐఐటీగా ప్రసిద్ధిగాంచింది.
- 2025 వరల్డ్ క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో ఇండియాలో మొదటిస్థానం, ప్రపంచంలో 150వ స్థానంలో నిలిచింది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. శిరీష్ కేదార్ వ్యవహరిస్తున్నారు.






### ఐఐటీ ఢిల్లీ

- ఈ సంస్థను యూకే సహకారంతో 1961లో ప్రారంభించారు. యూకే గవర్నమెంట్, ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీస్ ఇన్ లండన్ సహకారంతో ఇంజినీరింగ్ & టెక్నాలజీ సొసైటీని ప్రారంభించి ఐఐటీని నెలకొల్పారు. ఢిల్లీలో 325 ఎకరాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినియన్సీ కలిగిన సంస్థ ఇది. బీటెక్, ఎంటెక్, ఎంఎస్, ఎమ్మెస్సీ, ఎం డిజైన్, ఎంబీఏ తదితర కోర్సులను అందిస్తుంది. 2000లో టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ యూనిట్, 2012లో సోనిపట్ క్యాంపస్‌లను ఐఐటీడీ ప్రారంభించింది. ఎయిమ్స్ ఢిల్లీతో కలిసి జజ్జర్ క్యాంపస్‌లో బయోమెడికల్ రీసెర్చ్‌ను ప్రారంభించింది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. రంజన్ బెనర్జీ వ్యవహరిస్తున్నారు.
- సంస్థ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 56 వేల మంది ఇక్కడ గ్రాడ్యుయేషన్‌తో పాటు ఇతర కోర్సులను పూర్తిచేశారు. 6353 మంది పీహెచ్‌డీ, 18614 మంది బీటెక్ డిగ్రీని ఇక్కడ పూర్తి చేశారు.

### ఐఐటీ మద్రాస్

- జాతీయ ప్రాముఖ్యత కలిగిన విద్యాసంస్థల్లో మద్రాస్ ఐఐటీ ఒకటి. జర్మనీ సాంకేతిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన సంస్థ కావడం విశేషం. 1956లో ఈ సంస్థకు బీజం పడింది. దీనికి సంబంధించిన ఒప్పందం వెస్ట్ జర్మనీలోని బాన్ నగరంలో జరిగింది. 1959లో ఐఐటీ మద్రాస్‌ను కేంద్రం ప్రారంభించింది. సుమారుగా 550 మంది ఫ్యాకల్టీలు, 8,000 మంది విద్యార్థులతో 250 హెక్టార్ల విశాలమైన క్యాంపస్ మద్రాస్ ఐఐటీకి ఉంది. ఇంజినీరింగ్, ప్యూర్ సైన్సెస్‌తోపాటు పలు విభాగాలు ఈ సంస్థలో ఉన్నాయి. ఈ ఏడాది ఎన్ఐఆర్ఎఫ్ ప్రకటించిన జాబితాలో మొదటి స్థానంలో మద్రాస్ ఐఐటీ నిలిచింది. గత నాలుగేండ్లుగా మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.
- 16 అకడమిక్ డిపార్ట్‌మెంట్స్ కలిగి ఉంది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. వి.కామకోటి వ్యవహరిస్తున్నారు.
- ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్‌ను ఐఐటీ మద్రాస్ నిర్వహించింది.







రెండో జనరేషన్ ఐఐటీ

### ఐఐటీ ఇండోర్

- 2009లో ఇండోర్ సమీపంలో దీన్ని ప్రారంభించారు. Knowledge is for the well-being of everyone అనే నినాదంతో ఏర్పాటు చేశారు. మొదట్లో ఈ క్యాంపస్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ దేవీ అహల్య విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. మెంటార్‌గా ఐఐటీ బాంబే వ్యవహరించింది. తర్వాత శాశ్వత ప్రాంగణాన్ని ఇండోర్‌కు 25 కి.మీ. దూరంలోని సిమరోల్‌లో నిర్మించారు. సుమారు 501.42 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేశారు.
- జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో ఈ సంస్థ దూసుకుపోతుంది. విశాలమైన ఆన్‌లైన్ లైబ్రరీ సౌకర్యం ఇక్కడి ప్రత్యేకత. బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఐఐటీ ఇండోర్ ఆఫర్ చేస్తుంది.
- ప్రస్తుత డైరెక్టర్‌గా ప్రొ. సుహాస్ ఎస్ జోషి వ్యవహరిస్తున్నారు.